క్లుప్తంగా

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత..



పరిసరాలను పరిశుభ్రం చేస్తున్న ఉద్యోగులు

పాలకొండ: పర్యవరణ పరిరక్షణ అందరి బాధ్యతని స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకటేశ్వరరావు అన్నారు. స్వచ్ఛాంధ్రలో భాగంగా డిపో ఆవరణలో శనివారం పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డిపో ఆవరణలో ఏర్పాటు చేసిన బుట్టల్లో తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్యారేజ్ సిబ్బంది, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

పాలకొండ: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని విజయ ఆస్పత్రిలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక శాఖాధికారి జామి సర్వేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అలాగే ప్రమాదాలు జరిగితే నష్ట నివారణకు తీసుకోవాల్సిన అంశాలపై అవగాహన కల్పించారు. అగ్ని ప్రమాద సమయంలో లిఫ్ట్ వినియోగించరాదని.. మెట్ల మార్గం ద్వారానే కిందకు దిగాలని సూచించారు.

'కళాజాత'తో ప్రజాచైతన్యం



అవగాహన కల్పిస్తున్న కళాకారులు

జియ్యమ్మవలస రూరల్: కళాజాత పేరిట చేస్తున్న అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చైతన్యం తీసుకురావడమే లక్ష్యమని కళాకారులు అన్నారు. మండలంలోని పెదబుడ్డిడి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనుల వద్దకు కళాజాత కళాకారులు(తూర్పుగోదావరి జిల్లా, రావులపాలెం కళాకారుల బృందం) వెళ్లి, పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యం, పారిశుధ్యం, మూఢనమ్మకాలు తదితర అంశాలపై పాటలు, ప్రదర్శనల ద్వారా అవగాహన శనివారం కల్పించారు. కార్యక్రమంలో కళాకారుడు యడపల్లి రామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంపై అవగాహన కల్పించండి



మాట్లాడుతున్న సీడీపీఓ శాంతిభవాని

భామిని: గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పించాలని సీడీపీఓ శాంతి భవానీ సూచించారు. సన్నాయిగూడ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గర్భిణులకు సామూహిక సీమంతం చేపట్టారు. కార్యక్రమంలో ఎస్‌ఓ జ్యోతిలక్ష్మి, బీపీసీ వరలక్ష్మి, అంగన్‌వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మద్యం మత్తులో వాహనాలు నడపొద్దు..

పాలకొండ రూరల్: మద్యం తాగి వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని, ఇతరుల ప్రాణాలు తీయ వద్దని పాలకొండ సీఐ ఎం.చంద్రమౌళి సూచించారు. మండలంలోని సీతంపేట రూట్‌లో శనివారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహన చోదకులు నిబంధనలు పాటించాలన్నారు. మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులపై కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాలకొండ / కురుపాం
9951602844, 9010204441
Office mail : vzmadvt@gmail.com



జియ్యమ్మవలసలో మానవహారంగా ఏర్పడి స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేస్తున్న డీపీవో కొండలరావు తదితరులు



సీతంపేట: ఏరియా ఆస్పత్రి ఆవరణలో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ



భామిని: స్వచ్ఛాంధ్రలో భాగంగా మానవహారంగా ఏర్పడిన అధికారులు, సిబ్బంది



గుమ్మలక్ష్మీపురం/గుమ్మలక్ష్మీపురం(కురుపాం): ఎల్విన్‌పేటలో స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర ర్యాలీ



కురుపాంలో దుకాణాదారులకు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తున్న అటవీ సిబ్బంది



భామిని: ఈ వ్యర్థాల సమీకరణపై వివరిస్తున్న ఎంపీడీఓ సత్యం



గరుగుబిల్లి: రావివలస పీహెచ్‌సీ వద్ద పిచ్చిమొక్కలు తొలగిస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యంగా స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమం శనివారం నిర్వహించారు. గ్రామగ్రామాన జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొని, చీపుళ్లు చేతబట్టి రోడ్లు, వీధులు శుభ్రం చేసి, స్ఫూర్తి నింపారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని, అప్పుడే ఆరోగ్యవంతమైన సమాజం రూపుదిద్దుకుంటుందన్నారు. అనంతరం గ్రామాలను పరిశుభ్రంగా ఉంచుతామని గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు.

–పాలకొండ, కురుపాం నెట్‌వర్క్

తొందరపాటు నిర్ణయాలు వద్దు



విద్యార్థులను మోటివేషన్ చేస్తున్న అనంతరావు

గుమ్మలక్ష్మీపురం(కురుపాం): తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం వల్ల జీవితంలో ఎన్నో అనర్థాలు ఎదురవుతాయని, అలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని జిల్లా కెరీర్ గైడెన్స్ అండ్ మెంటల్ హెల్త్ కౌన్సిలర్ రేవల్ల అనంతరావు సూచించారు. కేజీబీవీ(కస్తూరిబాగాంధీ బాలికా విద్యాలయం) రాష్ట్ర పథక సంచాలకులు బి.శ్రీనివాసరావు, ఇన్‌చార్జ్ దేవానంద్ రెడ్డి ఆదేశాల మేరకు కురుపాంలోని కేజీబీవీని శనివారం సందర్శించిన ఆయన 'పరీక్షలు–మార్కులే జీవితామా?' అనే అంశంపై ప్రసంగించారు. చాలామంది చదువులో వెనకబడిన వారిని చులకనభావంతో చూస్తారని, అలా చూసి వారిని కించపరచవద్దన్నారు. వారి విద్యాప్రగతికి ఏం చేస్తే బాగుంటుందో ఆలోచన చేయాలన్నారు. చదువులో వారు బాగా రాణించేలా తోడ్పాటును అందించాలన్నారు. పరీక్షల్లో తక్కువ మార్కులు వచ్చినంత మాత్రాన జీవితంలో ఓడిపోయినట్లు కాదని భావించాలన్నారు. మన పొరుగింటి వాడి కన్నా తక్కువ మార్కులు వచ్చాయనో.. తల్లిదండ్రులు ఆశించిన విధంగా చదువులో రాణించలేకపోతున్నామనో బాధతోనో ఆత్మహత్యకు పాల్పడకూడదన్నారు. మనం ఏ సబ్జెక్టులో వెనకబడి ఉన్నామో గుర్తించి, మెల్లమెల్లగా ఆ సబ్జెక్టుపై పట్టు సాధించేందుకు ప్రయత్నం చేయాలన్నారు. అనంతరం పదో తరగతి తర్వాత ఏయే కోర్సుల్లో చేరితే ఏయే ప్రయోజనాలు ఉంటాయో విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఐ.కిరణ్‌కుమారి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



శ్రీనివాసరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ డిప్యూటీ సీఎం పుష్పశ్రీవాణి

జియ్యమ్మవలస రూరల్: మండలంలోని చినమేరంగి గ్రామంలో కో–ఆప్షన్ సభ్యుడు శివప్రసాద్‌ను మాజీ డిప్యూటీ సీఎం పాముల పుష్పశ్రీవాణి శనివారం పరామర్శించారు. ఇటీవల షార్ట్‌సర్క్యూట్ కారణంగా ఆయన ఎలక్ట్రికల్ షాపులో జరిగిన ప్రమాదం, నష్టం గూర్చి అడిగి తెలుసుకున్నారు. అక్కడి నుంచి బీజేపురం వెళ్లి అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎంపీటీసీ పాలక సింహాచలంను పరామర్శించి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆ తర్వాత గడసింగిపురం వెళ్లి, కృష్ణకాంత్‌ను పరామర్శించారు. ఆయన తాత పాలవలస శ్రీహరినాయుడు మరణానికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. అక్కడి నుంచి నీచుకవలస వెళ్లి పత్రిక శ్రీనివాసరావును పరామర్శించి, ఆయన కొడుకు రాజేష్ మృతికి గల కారణాలను తెలుసుకుని, సంతాపం ప్రకటించారు. ధైర్యంగా ఉండాలని బాధిత కుటుంబాన్ని ఓదార్చారు. ఆమె వెంట జెడ్పీటీసీ సభ్యురాలు ఎం.శశికళ, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కోట రమేష్‌నాయుడు, వైస్ ఎంపీపీ సంపత్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పీసా చట్టంపై అవగాహన పెంచుకోవాలి



అవగాహన కల్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మణమూర్తి

గుమ్మలక్ష్మీపురం: గిరిజనులంతా పీసా చట్టంపై అవగాహన పెంచుకోవాలని మాజీ ఎమ్మెల్యే, ఆదివాసీ జాగృతి సంఘం అధ్యక్షుడు కోలక లక్ష్మణమూర్తి సూచించారు. మండలంలోని గొరడ గ్రామంలోని గిరిజనులకు పీసా చట్టం–దాని ప్రయోజనాలపై శనివారం అవగాహన కల్పించారు. షెడ్యూల్డ్ ఏరియాల్లోని గిరిజనుల ఆచార, సంప్రదాయాలకు అనుగుణంగా ఈ చట్టం రూపొందించడం జరిగిందని, ఈ చట్టం ద్వారానే గిరిజనులు, గిరిజన ప్రాంతాల అభివృద్ధి సాధ్యమన్నారు. పీసా కమిటీ సభ్యులు కూడా సమాజ వనరుల పరిరక్షణకు పాటుపడాలని కోరారు. చట్టం మరింత పకడ్బందీగా అమలయ్యేలా చూడాలన్నారు.

చెత్త నుంచి సంపద సృష్టించాలి



సంతోషపురంలో ఎస్‌డబ్ల్యూపీసీని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి ప్రభాకరరావు

గరుగుబిల్లి: చెత్త నుంచి సంపద సృష్టించి, పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చాలని మండల ప్రత్యేకాధికారి ఒ.ప్రభాకరరావు సూచించారు. మండలంలోని సంతోషపురంలో ఉన్న ఎస్‌డబ్ల్యూపీసీ(సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ సెంటర్)ని ఆయన శనివారం సందర్శించారు. గ్రామాల్లో ఇంటింటి నుంచి సేకరించి ఎస్‌డబ్ల్యూపీసీలకు తరలిస్తున్న చెత్తతో సేంద్రియ ఎరువు తయారు చేసి, దానిని సబ్సిడీపై రైతులకు అందించి ఆదాయం సమకూర్చాలన్నారు. సేంద్రియ ఎరువులు వినియోగించి, పంటలు పండిస్తే ఆరోగ్యవంతమైన పంట, అధిక దిగుబడులు వస్తాయన్న విషయాలను రైతులకు తెలియజేయాలన్నారు. ఆయన వెంట సర్పంచ్ ఎ.తవిటినాయుడు, ఎంపీడీవో జి.పైడితల్లి, ఈవోపీఆర్‌డీ ఎల్.గోపాలరావు ఉన్నారు.

గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు



అధికారులకు సూచనలిస్తున్న డీపీవో కొండలరావు

జియ్యమ్మవలస: గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డీపీవో కొండలరావు సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో శనివారం సమావేశమైన ఆయన.. వేసవి నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే లబ్ధిదారులతో గృహనిర్మాణాలు వేగవంతం చేయాలన్నారు. రెవెన్యూ శాఖలోని పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు.

రేషన్ కార్డు దారులకు ఈకేవైసీ తప్పనిసరి

పార్వతీపురంటౌన్: రేషన్ కార్డు దారులు ఈకేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎస్ఎస్ శోభిక తెలిపారు. ఈ మేరకు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లాకు సంబంధించి 8,16,859 రేషన్ కార్డు దారులలో ఇప్పటివరకు 7,49,481 మంది ఈకెవైసీ చేయించుకున్నారని, 12,318 మంది 5 సంవత్సరాల లోపు పిల్లలకు, 668 మంది 80 సంవత్సరాలపై బడిన వారు ఉన్న వారికి అవసరంలేదన్నారు. 54,392మంది రేషన్ కార్డుదారులు ఈకేవైసీ తప్పకుండా చేయించుకోవాలని సూచించారు. కార్డుదారులు డీలర్ వద్ద కానీ, ఎండీయూ ఆపరేటర్ వద్ద కానీ ఈకేవైసీ తప్పకుండా చేయించుకోవాని తెలిపారు. ఈకేవైసీ మన రాష్ట్ర పరిధిలో ఎక్కడైనా చేసుకోవచ్చని, ఈకేవైసీ చేయించేందుకు చివరి తేదీ ఈనెల 30 కావున అందరూ ఈకేవైసీ చేయించుకోవాలని సూచించారు.

బెల్లం ఊటలు ధ్వంసం

సీతంపేట: నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా పెద్దవంగర పరిసర ప్రాంతంలో శనివారం తనిఖీలు నిర్వహించి 500 లీటర్ల పులిసిన బెల్లం ఊటలు ధ్వంసం చేసినట్లు పాలకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ కె. సూర్యకుమారి తెలిపారు. అలాగే 30 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని, 17 మంది పాత నేరస్తులపై బైండోవర్ చేశామన్నారు. తనిఖీల్లో ఇన్‌స్పెక్టర్లు పి.మురళీధర్, ఆర్.జాబిలమ్మ, ఎస్‌జే కావ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రవేశ పరీక్ష రేపు

భామిని: ఏపీ మోడల్ స్కూల్‌లో ఆరో తరగతి ప్రవేశాలకు సంబంధించి ((2025 –26 విద్యా సంవత్సరం) ప్రవేశ పరీక్ష ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ ఆర్.శివకుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటల నుంచి 12 వరకు పరీక్ష నిర్వహిస్తామని.. దరఖాస్తు చేసుకున్న వారందరూ అరగంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. స్థానిక మోడల్ స్కూల్‌లో ఆరో తరగతిలో వంద సీట్లు మాత్రమే ఉన్నాయన్నారు. హాల్‌టిక్కెట్లను వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని పేర్కొన్నారు.

వీడని గజరాజుల బెడద



పంటలను పరిశీలిస్తున్న హెచ్‌టీఓ జయశ్రీ

భామిని: మండలంలోని బిల్లుమడలో తిష్ట వేసిన ఏనుగుల గుంపు పంటలను నాశనం చేస్తున్నాయి. కొద్ది రోజులుగా పంటలను నాశనం చేస్తున్న ఏనుగులు శనివారం కూడా జీడి, కొబ్బరి చెట్లను నాశనం చేయడంతో పాటు డ్రిప్ ఇరిగేషన్ పరికరాలను ధ్వంసం చేశాయి. విషయం తెలుసుకున్న ఐటీడీఏ హెచ్‌టీఓ పేడాడ జయశ్రీ అధికారులు ధ్వంసమైన పంటలను పరిశీలించారు. నష్టాన్ని అంచనా వేసి ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు.


నవధాన్యాల సాగుతో నేల సారవంతం



నవధాన్యాల సాగుపై అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ సిబ్బంది

గరుగుబిల్లి: నవధాన్యాల సాగుతో నేల సారవంతమవుతుందని ప్రకృతి వ్యవసాయం రీజనల్ తీమోటిక్ లీడ్ కె.ప్రకాష్ అన్నారు. మండలంలోని సంతోషపురంలో నవధాన్యాల సాగుపై శనివారం అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ పంటల సాగుకు ముందు పొలాల్లో నవధాన్యాలు జల్లుకుని, 45 రోజుల తర్వాత ఆ మొక్కలను నేలలో కలియదున్నుకుంటే భూసారం పెరుగుతుందన్నారు. అలాగే శ్రీ పద్ధతిలో వరి, రాగులు, పప్పుదినుసులు, చిరుధాన్యాలను ఆరుతడి పంటలుగా సాగు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయం ఎస్ఎఫ్ఏ జి.అన్నపూర్ణ, మండల ఇన్‌చార్జ్ వి.పోలినాయుడు తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో బూట్ క్యాంప్



విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న సైన్స్ అధికారి, తదితరులు

సీతంపేట: మండల కేంద్రంలోని గిరిజన గురుకుల బాలుర పాఠశాలలో అటల్ టింకరింగ్ బూట్ క్యాంప్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి గిరడ లక్ష్మణరావు మాట్లాడుతూ.. 21వ శతాబ్దపు నైపుణ్యాలను అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. సమస్యలకు పరిష్కారం చూపే ప్రాజెక్ట్‌లను తయారు చేయాలని కోరారు. క్యాంప్‌లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏఎంఓ కోటిబాబు, ప్రిన్సిపాల్ నీలంనాయుడు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందివ్వడం జరుగుతుందని సర్పంచ్ బొంతాడ మహేష్, ప్రధానోపాధ్యాయుడు బి.జోసెఫ్‌లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికలకు సంబంధించి, గరుగుబిల్లి మండలం, రావుపల్లిలో ఉపాధ్యాయులు శనివారం అడ్మిషన్ డ్రైవ్ నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి, బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను వివరించారు. సుశిక్షితులైన ఉపాధ్యాయ సిబ్బందితో అత్యుత్తమ విద్యాబోధన చేయడంతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు బి.జానకి, పి.తవిటినాయుడు, మాజీ సర్పంచ్ జి.కాశినాయుడు తదితరులు పాల్గొన్నారు. –గరుగుబిల్లి

'రన్ ఫర్ జీసస్'



వీరఘట్టం: ర్యాలీ ప్రారంభిస్తున్న మతపెద్దలు



గుమ్మలక్ష్మీపురం: ర్యాలీలో క్రైస్తవులు

రన్ ఫర్ జీసస్ పేరిట కురుపాంలో క్రైస్తవులు శనివారం ర్యాలీ నిర్వహించారు. సర్వమానవాళి పాప పరిహారం నిమిత్తం శిలువ మరణం పొందిన ఏసుప్రభువు..సజీవుడై తిరిగి వస్తున్నాడని ఆయన పునరుత్థానాన్ని వేడుకగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఈస్టర్ పండగను ఘనంగా చేసుకోవాలని కోరారు. క్రీస్తు అనుసరించిన ప్రేమ, శాంతి, కరుణ మార్గాలను అనుసరించాలని పాస్టర్‌లు తెలిపారు.

–గుమ్మలక్ష్మీపురం, వీరఘట్టాం

సాక్షి సండే క్లాసిఫైడ్స్

HOUE FOR SALE
■ శృంగవరపు కోట, విజయనగరం జిల్లా పెద్ద వీధిలో 3 అంతస్తుల కొత్త బిల్డింగ్ ప్రతి ఒక్క అంతస్తు 1000 చ॥ అ॥ లతో అమ్మకమునకు కలదు. ఫోన్ : 94401 56996 [V- 6731]

DUPLEX HOUSE FOR SALE
■ Duplex House 3 BHK (E/F) 3 Bathrooms in 90 Sq.Yds. (18x45) VUDA Plot 1750 Sq.ft. @ 55L, False Ceiling at Sunrise Gardens. Behind Lorvens School, Mudidam, VZM. Ph : 80968 84445 [V- 12404]

PLOT FOR SALE
■ భోగాపురం ఎయిర్‌పోర్ట్ దగ్గర VUDA లేఅవుట్‌లో 200 చ॥గ॥ అమ్మకానికి కలదు. స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లోన్ సదుపాయం కలదు. ఫోన్ : 97059 40444 [SCA25002793]
■ ఒక సెంటు 1 లక్ష 45 వేలు మాత్రమే. రణస్థలం NH-5 కి 8 కి.మీ. లో & ఒక సెంటు 3 లక్షల 12 వేలు కామవరం (భోగాపురం) NH-5 కి 2కి.మీ. దూరంలో అమ్మకం. ఫోన్ : 91009 26640 [V- 13682]

PROPERTY FOR SALE
■ A House Site 18.5 Cents (50 x 161) for Sale at RTC Depo backside Palakonda. Contact : 9492263081 [HA-10735]

WANTED
■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీ: 20-25000/- భో+వసతి+ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671 [B-1270235]

■ ప్రముఖ స్టీల్ కంపెనీ యందు ఎక్స్ పోర్టు, ఇంపోర్ట్ మార్కెటింగ్ విధులు నిర్వహించుటకు అనుభవం కలిగిన అభ్యర్థులు కావలెను. ఆంగ్లభాష, కంప్యూటర్ తెలిసిన వారికి ప్రాధాన్యత. 901055 9955, 83284 89418. [N-1266563]
■ కావలెను. కేర్ టేకర్స్ నర్సులు, విజయవాడలో పేషెంట్ల ఇళ్ళ వద్దనే వుండి చూసుకొనుటకు అత్యధిక జీతం+ వ+భో. ఆంధ్ర హోమ్‌కేర్స్ VJA ✆ 91608 35559, 93473 80332 [B-001]
■ AP అంతటా APSRTC నందు కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు 10th, ITI అభ్యర్థులు కావలెను. జీతం: 12,000-21,000. అన్ని రకాల కాంట్రాక్ట్ ఉద్యోగాలకు సంప్ర: 9949942245. [T-2406]
■ త్రినేత్ర హోంకేర్‌లో వృద్ధులను పేషెంట్లను చంటి పిల్లలను చూసుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి ఫుడ్. జీ : 18K. Ph: 8520980099, 8520874499 [SCA25002806]
■ కష్టమైన్లే కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/ పురుషులు ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15వేలు-40 వేలు, ఫ్రీ రూమ్+భోజనం. Hyd. Ph: 9014885406 [HA-379]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.